చదువు

10

హైదరాబాద్

బుధవారం నవంబరు 29, 2023 ఈనాడు

■ e-mail: edc@eenadu.in

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

అన్నా వర్సిటీలో జూనియర్ కాలిబ్రేషన్ ట్రైనీలు

చెన్నైలోని అన్నా యూనివర్సిటీ- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

◆ జూనియర్ కాలిబ్రేషన్ ఇంజినీర్: 01 ◆ కాలిబ్రేషన్ ట్రైనీ: 02

అర్హత: డిప్లొమా/డిగ్రీ/ బీఈ/ బీటెక్/ ఎంఎస్సీ (ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/బయో మెడికల్).

వేతనం: జూనియర్ కాలిబ్రేషన్ ఇంజినీర్ పోస్టుకు రూ.20,000 నుంచి రూ.35,000; కాలిబ్రేషన్ ట్రైనీ పోస్టుకు రూ.8,000 నుంచి రూ.12,000.

దరఖాస్తు పంపాల్సిన ఈ-మెయిల్: au.nhhid@gmail.com

దరఖాస్తుకు చివరి తేదీ: 30-11-2023

వెబ్‌సైట్: https://www.annauniv.edu/events.php

బాంబే ఐఐటీలో..

ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే- ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్: 37 పోస్టులు

అర్హత: బ్యాచిలర్ డిగ్రీ (ఆర్ట్స్, సైన్స్, కామర్స్). **వయసు:** 27 ఏళ్ల మించకూడదు.

దరఖాస్తులు పంపాల్సిన ఈ-మెయిల్: jobs@iitb.ac.in

దరఖాస్తుకు చివరి తేదీ: 21-12-2023

వెబ్‌సైట్: https://www.iitb.ac.in/en/careers/staff-recruitment

లైబ్రరీ ఆఫీసర్ పోస్టులు

ఐఐటీ బాంబే- ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **లైబ్రరీ ఆఫీసర్:** 02 పోస్టులు

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్).

వయసు: 40 సంవత్సరాలు మించకూడదు. **వేతన శ్రేణి:** నెలకు రూ.56,100- రూ.1,77,500. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తులు పంపాల్సిన ఈ-మెయిల్: jobs@iitb.ac.in

దరఖాస్తుకు చివరి తేదీ: 21-12-2023

వెబ్‌సైట్: https://www.iitb.ac.in/en/careers/staff-recruitment

అప్రెంటిస్‌షిప్

ఎయిర్‌ఫోర్స్ అథారిటీలో అప్రెంటిస్‌లు

ఎయిర్‌ఫోర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ), నార్తర్న్ రీజియన్.. అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

■ గ్రాడ్యుయేట్- 22, టెక్నికల్- 90, ఐటీఐ ట్రేడ్- 73

మొత్తం ఖాళీలు: 185. **విభాగాలు:** సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్సు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఏరోనాటికల్, ఆర్కిటెక్చర్, మెకానికల్, ఆటోమొబైల్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, మ్యాథమెటిక్స్/స్టాటిస్టిక్స్, డేటా అనాలిసిస్, స్టెనో.

అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ. **వయసు:** 18 - 26 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: విద్యార్హత మార్కులు, ఇంటర్వ్యూ, మెడికల్ ఫిట్‌నెస్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03-12-2023 **వెబ్‌సైట్:** https://www.aai.aero/

భారతీయ విమానపత్తన ప్రాధికరణ
AIRPORTS AUTHORITY OF INDIA

పది పాసైతే చాలు! సాయుధ దళాల్లో కొలువులు

కేంద్ర సాయుధ దళాల్లో 26,146 కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ప్రకటన విడుదల చేసింది. పదో తరగతి విద్యార్హతతోనే వీటికి పోటీ పడొచ్చు. మహిళలూ అర్హులే. కంప్యూటర్ బేస్డ్, దేహదార్ఢ్య, శారీరక ప్రమాణ, మెడికల్ టెస్టులతో నియామకాలుంటాయి. శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు.

దేశవ్యాప్తంగా 26,146 కానిస్టేబుల్ ఖాళీలు

మొదటి నెల నుంచే సుమారు రూ.40 వేల వేతనం అందుకోవచ్చు. భవిష్యత్తులో పదోన్నతులుంటాయి.

సాయుధ దళాల్లో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) దాదాపు ఏటా ప్రకటన విడుదల చేస్తోంది. పదో తరగతి విద్యార్హతతో, జనరల్ అభ్యర్థులు 23 ఏళ్ల వయసు వరకు పోటీ పడవచ్చు. అందువల్ల వీటిని లక్ష్యంగా చేసుకున్నవారు విజయం సాధించడానికి అవకాశాలెక్కువ. ఎంపికైనవారు.. ఆసక్తి, మెరిట్ ప్రకారం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ), స్పెషల్ ఫ్రాంటియర్ ఫోర్స్ (ఎస్ఎఫ్ఎఫ్), అస్సాం రైఫిల్స్ (ఏఆర్)లో నచ్చిన విభాగంలో సేవలు అందించవచ్చు. వీటిలో ఎందులో చేరినప్పటికీ వేతనం మాత్రం అందరికీ సమానమే. వీరు శిక్షణ అనంతరం విధుల్లోకి చేరిన తర్వాత లెవెల్-3 మూలవేతనం రూ.21,700 పొందుతారు. దీనికి అదనంగా డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర ప్రోత్సాహకాలు దక్కుతాయి తొలి నెల నుంచే సుమారు రూ.40 వేలు అందుకోవచ్చు. విధుల్లో ప్రతిభ, విద్యార్హత, అనుభవంతో హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై స్థాయికి చేరుకోవచ్చు. శాఖాపరమైన పరీక్షల ద్వారా ఎస్సై, ఆపై స్థాయికీ ఎంపిక కావచ్చు.

పరీక్ష ఇలా

గత ఏడాది నుంచి ప్రశ్నల సంఖ్యను 80కి పరిమితం చేశారు. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. ప్రశ్నపత్రం 160 మార్కులకు ఉంటుంది. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్, ఎలిమెంటరీ మ్యాథమేటిక్స్, ఇంగ్లిష్/ హిందీ విభాగాల్లో ఒక్కో అంశం నుంచి 20 చొప్పున మొత్తం 80 ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. వీటికి ఒక గంటలో సమాధానాలు గుర్తించాలి. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. తప్పుగా గుర్తించిన జవాబుకు పావు మార్కు చొప్పున తగ్గిస్తారు. పదో తరగతి స్థాయిలోనే ప్రశ్నలు వస్తాయి. మార్క్ టెస్టు ఎస్ఎస్‌బీ వెబ్‌సైట్‌లో పరీక్షకు కొద్ది రోజుల ముందు అందుబాటులో ఉంచుతారు.

పరీక్షలో అర్హత సాధించడానికి జనరల్ అభ్యర్థులు 30, ఓబీసీ, ఈడబ్ల్యుఎస్‌లు 25, ఎస్సీ, ఎస్టీలు 20 శాతం మార్కులు పొందడం తప్పనిసరి. ఎన్‌సీసీ సర్టిఫికెట్‌కు 5, బీ ఉంటే 3, ఏ ఉన్నవారికి 2 శాతం మార్కులు కలుపుతారు. ఇలా అర్హత మార్కులు పొందినవారి జాబితా నుంచి విభాగాల వారీ మొత్తం ఖాళీలకు 8 రెట్ల సంఖ్యలో అభ్యర్థులకు ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తారు.

పీఈటీ, పీఎస్‌టీ

పీఈటీలో భాగంగా పురుషులు 5 కి.మీ. దూరాన్ని 24 నిమిషాల్లో, మహిళలు 1.6 కి.మీ. దూరాన్ని 8 1/2 నిమిషాల్లో చేరుకోవాలి. పీఎస్‌టీలో.. పురుషులు 170, మహిళలు 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఎస్టీ పురుషులు 162.5, మహిళలు 150 సెం.మీ. ఉంటే సరిపోతుంది. పురుషుల ఛాతీ విస్తీర్ణం 80 సెం.మీ. (ఎస్టీలకు 76) తప్పనిసరి. ఊపిరి పీల్చినప్పుడు 5 సెం.మీ. పెరగాలి. ఎత్తుకు తగ్గ బరువుండాలి. అన్ని విభాగాల్లోనూ అర్హత సాధించినవారి జాబితా నుంచి వారు పరీక్షలో సాధించిన మార్కుల మెరిట్ ప్రకారం కేటగిరీలవారీ ఖాళీలకు 2 రెట్ల సంఖ్యలో అభ్యర్థులను మెడికల్ టెస్టుకు ఎంపిక చేస్తారు. అందులోనూ విజయవంతం కావాలి. తుది నియామకాలు పరీక్షలో సాధించిన మార్కుల మెరిట్, విభాగాల వారీ ఖాళీలు, రిజర్వేషన్ల ప్రకారం ఉంటాయి. అభ్యర్థులు దరఖాస్తు నింపినప్పుడే సర్వీసులవారీ ప్రాధాన్యం తెలపాలి. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకున్నవారు కానిస్టేబుల్ హోదాతో విధుల్లో కొనసాగవచ్చు.

ఏ అంశాల్లో ప్రశ్నలు?

జనరల్ ఇంటెలిజన్స్ అండ్ రీజనింగ్: నంబర్ ఎనాలజీ, పోలికలు, తేడాలు, పరిశీలనలు, సంబంధాలు నంబర్ క్లాసిఫికేషన్, ఫిగర్ ఎనాలజీ, నంబర్ సిరీస్, కోడింగ్ - డీకోడింగ్, వర్డ్ బిల్డింగ్... మొదలైన విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. గణితంలోని ప్రాథమికాంశాలపై పట్టు సాధించడం ద్వారా వీటికి సమాధానాలు గుర్తించవచ్చు. తర్కంతో ముడిపడే తేలిక ప్రశ్నలే వస్తాయి.

జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్: ఈ విభాగంలోని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించడానికి ప్రత్యేక ప్రావీణ్యం అవసరం లేదు. సాధారణ పరిజ్ఞానంతోనే జవాబులు రాయవచ్చు. ఎక్కువ ప్రశ్నలు దైనందిన జీవితంతో ముడిపడే ఉంటాయి. పర్యావరణాంశాలకు ప్రాధాన్యం. రోజువారీ సంఘటనలే (వర్తమాన వ్యవహారాలు) ప్రశ్నలుగా వస్తాయి. వీటితోపాటు భారత్- పొరుగు దేశాలు, చరిత్ర, సంస్కృతి, భూగోళం, ఆర్థిక వ్యవహారాలు, పాలిటీ, సైన్స్ అంశాల నుంచీ ప్రశ్నలు ఉంటాయి. హైస్కూల్ సోషల్, సైన్స్ పాఠ్యపుస్తకాలు బాగా చదువుకుంటే సరిపోతుంది. వర్తమాన వ్యవహారాల ప్రశ్నలు ఎదుర్కోవడానికి జనవరి 2023 నుంచి ముఖ్యాంశాలపై దృష్టి సారించాలి.

ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్: అంకెలతో ముడిపడే ప్రశ్నలే ఎక్కువగా అడుగుతారు. అంకెల మధ్య సంబంధం, శాతాలు, సగటు, భిన్నాలు, నిష్పత్తి, సరాసరి, లాభనష్టాలు, కాలం-పని, కాలం-దూరం, వడ్డీ, డిస్కౌంట్, కొలతలు, క.సా.గు., గ.సా.భా., వైశాల్యాలు, ఘనపరిమాణాలు మొదలైన అంశాల్లో ప్రశ్నలు వస్తాయి. వీటిలో దాదాపు అన్ని అంశాలూ హైస్కూల్ మ్యాథ్స్ పుస్తకాల్లోనివే. వాటిని బాగా చదువుకుని వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే సరిపోతుంది.

ఇంగ్లిష్: అభ్యర్థి ప్రాథమిక ఆంగ్ల పరిజ్ఞానాన్ని పరిశీలించేలా ప్రశ్నలు వస్తాయి. ఖాళీలు పూరించడం, వ్యాక్యంలో తప్పును గుర్తించడం, సమానార్థాలు, వ్యతిరేక పదాలు, తప్పుగా ఉన్న పదాన్ని గుర్తించడం, జాతీయాలు, సామెతలు, ప్రత్యక్ష, పరోక్ష వాక్యాలుగా మార్చడం, వాక్యంలో పదాలను క్రమ పద్ధతిలో అమర్చడం, కాంప్రహెన్షన్.. తదితర విభాగాల నుంచే వీటిని అడుగుతారు హైస్కూల్ స్థాయి ఆంగ్ల పాఠ్యపుస్తకాల్లోని వ్యాకరణాంశాలు బాగా చదువుకుంటే ఎక్కువ మార్కులు సాధించడం కష్టమేమీ కాదు.

సన్నద్ధత

- సిలబస్ వివరాలు శ్రద్ధగా గమనించాలి. అందులోని అంశాలవారీ వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించాలి. పాత ప్రశ్నపత్రాలు పరిశీలించాలి. వీటి ద్వారా ప్రశ్నల స్థాయి తెలుస్తుంది. సాధనను అందుకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి.
- పరీక్షలో 60 నిమిషాల వ్యవధిలో 80 ప్రశ్నలకు జవాబులు గుర్తించాలి. అంటే ప్రతి ప్రశ్నకూ సమయం కేవలం 45 సెకన్లే. అందువల్ల అభ్యర్థులు తక్కువ వ్యవధిలో వీలైనన్ని సరైన సమాధానాలు గుర్తిస్తేనే విజయం సాధించగలరు.
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ ఇంటెలిజెన్స్ విభాగాల ప్రశ్నలకు జవాబులు గుర్తించడానికి ఎక్కువ సమయం కావాలి. పరీక్షకు ముందు ఎక్కువ సంఖ్యలో మాదిరి ప్రశ్నలు సాధన చేయడం, సూత్రాలు ఉపయోగించే విధానం, షార్ట్ కట్ మెథడ్స్‌పై పట్టు సాధిస్తే తక్కువ వ్యవధిలో జవాబు గుర్తించగలుగుతారు.
- సన్నద్ధత పూర్తయిన తర్వాత కనీసం పది మాక్ టెస్టులు రాయాలి. వాటి ఫలితాలను సమీక్షించుకుని, తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి.
- రుణాత్మక మార్కులు ఉన్నందున జవాబులు తెలియనివాటిని వదిలేయాలి.
- ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్.. అగ్నివీర్ పరీక్షల ప్రశ్నపత్రాలూ అధ్యయనంలో ఉపయోగమే. పరీక్షకు ముందు ఎస్ఎస్‌సీ వెబ్‌సైట్‌లో ఉంచిన మాక్ టెస్టునూ రాయాలి.
- తర్వాత దశకు చేరుకోవడానికి పరీక్షలో అర్హత సాధించడం ముఖ్యం కాబట్టి దానిపైనే దృష్టి పెట్టాలి. అది ముగిసిన తర్వాత ఫిజికల్ టెస్టుల్లో ఉత్తీర్ణతకు సాధన చేయవచ్చు.

ముఖ్య సమాచారం

ఖాళీలు: 26,146.

- బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)-6174
- సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)-11025
- సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్)-3337
- సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ)-635
- ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ)-3189
- అస్సాం రైఫిల్స్ (ఏఆర్)-1490
- సెక్రటేరియట్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్)-296.

ఈ ఏడాది నార్కోటిక్ బ్యూరోలో ఖాళీలు లేవు.

అర్హత: పదో తరగతి ఉత్తీర్ణత.

వయసు: జనవరి 1, 2024 నాటికి 18-23 ఏళ్ల మధ్య ఉండాలి. జనవరి 2, 2001 - జనవరి 1, 2006 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

ఆన్‌లైన్ దరఖాస్తులు: డిసెంబరు 31 రాత్రి 11 వరకు స్వీకరిస్తారు.

దరఖాస్తు ఫీజు: రూ. వంద. మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు మినహాయించారు.

పరీక్ష: ఫిబ్రవరి, మార్చిలో. తేదీలను తర్వాత ప్రకటిస్తారు.

పరీక్ష కేంద్రాలు: ఏపీలో.. చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయనగరం, విజయవాడ, విశాఖపట్నం. తెలంగాణలో.. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.

వెబ్‌సైట్: https://ssc.nic.in/

ఇంటర్న్‌షిప్స్

అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఎస్ఈఓ, ఎస్ఈఎం నైపుణ్యాలు

internshala.com/i/10d834

విజయవాడలో

ఆపరేషన్స్

సంస్థ: ఐకుశల్ స్పేసెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 4, 2023
అర్హతలు: ఆపరేషన్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/f2b800

గుంటూరు, హైదరాబాద్, విజయవాడ, వైజాగ్‌లో

రిక్రూట్‌మెంట్

సంస్థ: సింప్లిఫై సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: నవంబరు 29, 2023
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/08af4e

వర్క్ ఫ్రమ్ హోమ్

స్టాక్‌మార్కెట్ మేనేజ్‌మెంట్

సంస్థ: గ్రోత్‌క్లూస్ స్టైపెండ్: నెలకు రూ.1,000-4,000 దరఖాస్తు గడువు: డిసెంబరు 25, 2023 అర్హతలు: సేల్స్, మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/16c3ef

ఫైనాన్స్

సంస్థ: గోలర్ వెబ్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.4,500-6,500
దరఖాస్తు గడువు: డిసెంబరు 5, 2023
అర్హతలు: అకౌంటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫైనాన్షియల్ మోడలింగ్, ఇన్వెస్టింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ట్యాలీ నైపుణ్యాలు
internshala.com/i/b85856

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: వెబ్ ఇగ్నిటో
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, కోరల్‌డ్రా, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/087a24

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: డిజిప్లస్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023

సోషల్‌మీడియా మార్కెటింగ్

సంస్థ: స్కిల్ స్ట్రీట్ స్టైపెండ్: నెలకు రూ.5,000 దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023 అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎస్ఈఓ, ఎస్ఈఎం నైపుణ్యాలు
internshala.com/i/c3ef06

మీడియా అండ్ పీఆర్

సంస్థ: ఎఫ్ స్క్వేర్ మీడియా
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: మీడియా అండ్ పీఆర్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/ef9390

సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్

సంస్థ: ఆబ్లిక్ ల్యాబ్స్ స్టైపెండ్: నెలకు రూ.3,000 దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023 అర్హతలు: ఎస్ఈఓ, ఎస్ఈఎం నైపుణ్యాలు
internshala.com/i/b5b79a

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: డిజి గ్రో హబ్ ఎడ్యుకేషన్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్, మాట్లాడటం, రాయడం, ఎస్ఈఓ, ఎస్ఈఎం నైపుణ్యాలు
internshala.com/i/8004c7

ఎస్‌పాంగిల్ కన్సల్టింగ్

1.ఇంటీరియర్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: 3డీస్ మ్యాక్స్, ఆటోక్యాడ్ నైపుణ్యాలు
internshala.com/i/8847b9

2.యూఐ/యూఎక్స్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.7,500
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్ నైపుణ్యం
internshala.com/i/162703

దూరవిద్యలో ఇంజినీరింగ్..?

డిప్లొమా ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. తర్వాత ఉద్యోగం చేస్తూ.. బీటెక్‌ని దూరవిద్యలో చదవాలనుంది. ఈ కోర్సును దూరవిద్యలో ఏ యూనివర్సిటీలు అందిస్తున్నాయి?
- ఎస్.మోహన్‌మౌళి

■ ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులను రెగ్యులర్‌గానే చదవాలి. ఇలాంటి కోర్సుల్లో విషయ పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలు కూడా చాలా అవసరం. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ప్రస్తుత నిబంధనల ప్రకారం ఇంజినీరింగ్ కోర్సును దూరవిద్య ద్వారా చదవడం కుదరదు. కానీ, మీరు ఈవినింగ్ కళాశాలలో మూడు సంవత్సరాల ఇంజినీరింగ్ కోర్సును రెగ్యులర్‌గా చదివే అవకాశం ఉంది. కొన్ని యూనివర్సిటీలు మాత్రం సాయంకాలం బదులు శని/ ఆదివారాల్లో తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ వారి ఏఎంఐఈ (అసోసియేట్ మెంబర్ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్) / ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజినీర్స్ (ఐఈటీఈ) పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే, ఆ సర్టిఫికెట్ ఇంజినీరింగ్ డిగ్రీకి సమానం అవుతుంది. కాకపోతే, ఆ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉంటుంది. భవిష్యత్తులో ఇంజినీరింగ్ కోర్సును కూడా ఆన్‌లైన్ పద్ధతిలో చదివే అవకాశాలు రావచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పవర్‌గ్రిడ్‌లో జూనియర్ టెక్నీషియన్ ట్రైయినీలు

మహారత్న కేటగిరీకి చెందిన పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్) 203 జూనియర్ టెక్నీషియన్ ట్రెయినీ (ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ), డాక్యుమెంట్ వెరిఫికేషన్, ట్రేడ్ టెస్ట్, ప్రీ-ఎంప్లాయ్‌మెంట్ మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక చేస్తారు.

ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో ఐటీఐ (ఎలక్ట్రికల్) పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేయవచ్చు. ఉన్నత సాంకేతిక అర్హతలైన డిప్లొమా/ బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేయడానికి అనర్హులు. దరఖాస్తు రుసుము రూ.200. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు లేదు. మొత్తం 203 పోస్టుల్లో అన్‌రిజర్వ్‌డ్ అభ్యర్థులకు 89, ఈడబ్ల్యూఎస్‌కు 18, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు 47, ఎస్సీలకు 39, ఎస్టీలకు 10 కేటాయించారు.

12.12.2023 నాటికి అభ్యర్థుల వయసు 27 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు కేటగిరీని బట్టి పదేళ్ల అంతకంటే ఎక్కువ సంవత్సరాల సడలింపు ఉంటుంది.

కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. వ్యవధి 2 గంటలు. ప్రశ్నపత్రంలో రెండు పార్టులుంటాయి.

✦ పార్ట్-1లో టెక్నికల్ నాలెడ్జ్ (టీకేటీ) 120 ప్రశ్నలు ఉంటాయి.

✦ పార్ట్-2లో ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఏటీ) - 50 ప్రశ్నలకు ఉంటుంది.

✦ ప్రశ్నకు 1 మార్కు కేటాయించారు. ప్రతి తప్పు సమాధానానికీ, ఒక టికంటే ఎక్కువ జవాబులు గుర్తించినా.. పావు మార్కు తగ్గిస్తారు.

✦ పార్ట్-1లోని టెక్నికల్ నాలెడ్జ్ (టీకేటీ) ప్రశ్నలు ఐటీఐ-ఎలక్ట్రీషియన్ ట్రేడ్ సిలబస్‌కు సంబంధించినవి ఉంటాయి. ఈ సబ్జెక్టుల్లోని ముఖ్యాంశాలను పునశ్చరణ చేసుకుంటే ఎక్కువ మార్కులు సంపాదించే అవకాశం ఉంటుంది. ✦ చదివిన సబ్జెక్టులేనని నిర్లక్ష్యం చేయకుండా వాటిలో గట్టి పట్టు సాధించాలి. ✦ పార్ట్-2లోని ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో భాగంగా.. జనరల్ ఇంగ్లిష్, రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ అవేర్‌నెస్‌కు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు.

✦ పార్ట్-2లోని ఆప్టిట్యూడ్ టెస్ట్ కోసం.. బ్యాంక్, ఎస్ఎస్‌సీలాంటి పోటీ పరీక్షల పాత ప్రశ్నపత్రాలను సాధన చేయొచ్చు.

✦ ఏయే అంశాల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకుని వాటికి అదనంగా సమయాన్ని కేటాయించాలి. ✦ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే మోడల్ టెస్ట్‌లనూ రాయడం ద్వారానూ ఈ అంశాలపై పట్టు సాధించవచ్చు. ✦ ముఖ్యంగా నిర్దిష్ట వ్యవధిలోగా అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయడం సాధన చేయాలి.

అర్హతకు ఎన్ని మార్కులు?

ఈ పరీక్షలో అన్‌రిజర్వ్‌డ్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 40 శాతం, రిజర్వ్‌డ్ కేటగిరీ వారు 30 శాతం అర్హత మార్కులు సాధించాలి.

■ సీబీటీలో అర్హత సాధించినవాళ్లను డాక్యుమెంట్ వెరిఫికేషన్, ట్రేడ్ టెస్ట్‌కు ఎంపికచేస్తారు. ■ ట్రేడ్ టెస్ట్ అనేది అర్హత పరీక్ష మాత్రమే. దీంట్లో సాధించిన మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. ■ రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా.. ప్రీ ఎంప్లాయ్‌మెంట్ మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహించి అభ్యర్థులను తుది ఎంపిక చేస్తారు. ■ మెడికల్ ఎగ్జామినేషన్‌లో భాగంగా ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకుంటారనేది వెబ్‌సైట్‌లో వివరంగా తెలియజేశారు.

■ పరీక్ష కేంద్రాలను రీజియన్లవారీగా విభజించారు. ఎస్ఆర్-1 రీజియన్ కిందికి.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం కేంద్రాలు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు రాత పరీక్షకు దరఖాస్తులో ఎస్ఆర్-1 రీజియన్‌ను ఎంపిక చేసుకోవాలి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఒకే రోజున, ఒకే సెషన్‌లో జరుగుతుంది. కాబట్టి అభ్యర్థులు ఒక్క రీజియన్‌కు మాత్రమే దరఖాస్తు చేయాలి.

గమనించాల్సినవి

■ ఒకరు ఒక దరఖాస్తును మాత్రమే పంపాలి.

■ దరఖాస్తు ప్రింటవుట్‌ను భద్రపరుచుకోవాలి. దీన్ని డాక్యుమెంట్ వెరిఫికేషన్ సమయంలో సమర్పించాలి.

■ ప్రభుత్వ/ పీఎస్‌యూల్లో పనిచేసే ఉద్యోగులు దరఖాస్తు సమయంలోనే 'నో అబ్జెక్షన్ సర్టి